# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## **ప్రాంతీయ వార్తలు**

**తేది : 27-10-2024** సమయం : **6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **ప్రధానమంత్రి నరేంద్రమోదీ "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 115వ సంచిక ఈ ఉదయం 11 గంటలకు ప్రసారమవుతుంది.**

2. **విశాఖపట్నం నుంచి విజయవాడ విమాన సర్వీసులను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఈరోజు విశాఖపట్నం లో ప్రారంభించనున్నారు.**

3. **మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు.**

4. **తెలంగాణలో దీపావళి పండుగ సందర్భంగా మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయించింది.**

5. **ఆంధ్రప్రదేశ్ లో ఇసుక అందరికి అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.**

**==========================**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 115వ సంచిక ఈ ఉదయం 11 గంటలకు ప్రసారం మవుతుంది. మన్ కీ బాత్ తెలుగు అనువాదం ప్రధాని ప్రసంగం అయిన వెంటనే ఒకసారి, రాత్రి 8 గంటలకు, మరోసారి ఉభయ తెలుగు రాష్ట్రాలలోని అన్ని ఆకాశవాణి కేంద్రాల ద్వారా ప్రసారమౌతుంది.

-------------------------

ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం నుంచి విజయవాడకు మరో రెండు విమాన సర్వీసులు ఈ రోజు నుంచి అందుబాటులోకి రానున్నాయి. వీటిని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఈరోజు విశాఖపట్నం లో ప్రారంభించనున్నారు. ఇండిగో, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సంస్థలు ఈ సర్వీసులను నడపనున్నాయి. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఇండిగో విమానం విశాఖకు చేరుకుంటుందని, అక్కడ నుంచి విమానం తిరిగి విజయవాడ వస్తుందని అధికారులు తెలిపారు. అలాగే ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సర్వీస్ ఉదయం 9.35 గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి 10.35 గంటలకు విజయవాడ చేరుకుంటుందని అధికారులు తెలిపారు.

-------------------------

---------------------------

ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. నంద్యాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి నిన్న మాట్లాడుతూ, సూపర్ సిక్స్ పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దీపావళి నుండి ఉచిత సిలిండర్లను అమలు చేయనున్నామని మంత్రి తెలుపుతూ

వాయిస్ 30 సెకన్లు

---------------------------

తెలంగాణలో దీపావళి పండుగ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లను మొదటి విడతగా ప్రారంభించాలని మంత్రి వర్గం నిర్ణయించిందని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ లో ముఖ్యమంత్రి ఎ,రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో నిన్న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. ఈ సమావేశ వివరాలను మంత్రి పాత్రికేయులకు వెల్లడించారు. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో 3,500 ఇళ్ల చొప్పున ఇందిరమ్మ గృహాలను నిర్మించనున్నట్లు తెలిపారు. అలాగే ఏటూరునాగారంను రెవెన్యూ డివిజన్‌గా మార్పు, సమ్మక్క సారలమ్మ గిరిజన విశ్వవిద్యాలయానికి 211 ఎకరాలను కేటాయిస్తూ మంత్రి వర్గం తీర్మానం చేసింది. నాగోల్-ఎల్బీ నగర్-హయత్ నగర్, ఎల్బీ నగర్-శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో రైలు మార్గాల విస్తరణకు మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని మంత్రి ఈ సందర్భంగా వివరించారు.

---------------------------

మూసీ నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాదులో నిన్న ఆయన మాట్లాడుతూ మూసీ నిర్వాసితులను ఆదుకునేందుకు ప్రభుత్వం వారు నివాసం ఉండే చోటే బహుళ అంతస్తుల భవంతులను నిర్మించి, వారి పిల్లల కోసం సమీకృత పాఠశాలలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. మూసీ నిర్వాసిత మహిళలతోపాటు నగరంలోని డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామన్నారు. హైదరాబాద్‌లో ఉన్న పార్కులు, చెరువులు, గుట్టలు, ప్రభుత్వ భూములను రక్షించేందుకు హైడ్రా పనిచేస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్ లో ఇసుక అందరికి అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో మంత్రి నిన్న పాత్రికేయులతో మాట్లాడుతూ, ఇసుక సరఫరా, రవాణాలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇసుక డిమాండ్ మేరకు సరఫరా పెంచే విధంగా చర్యలు చేపట్టనున్నామని మంత్రి తెలుపుతూ,

---------------------------

ఆంధ్రప్రదేశ్లో ధరల నియంత్రణ, మార్కెట్ జోక్యం పై రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన మంత్రివర్గ ఉప సంఘం లో సభ్యులుగా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఉంటారని ప్రభుత్వం పేర్కొంది. నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరల ఆకస్మిక

పెరుగుదల అంశంపై ఈ కమిటీ అధ్యయనం చేసి ధరల తగ్గింపునకు చేపట్టాల్సిన చర్యలపైనా సిఫార్సులు చేస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో తెలిపింది . ధరలను తగ్గించేందుకు శాశ్వత ప్రాతిపదికన ధరల నియంత్రణ నిధిని ఏర్పాటు చేసేందుకు సూచనలు ఇవ్వాలని వెల్లడించింది.

---------------------------

తెలంగాణలోని ములుగు జిల్లా తాడ్వాయి మండలం లో జరిగే సమ్మక్క సారలమ్మల మేడారం చిన్న జాతర తేదీలను ఆలయ అర్చకులు ప్రకటించారు. వచ్చే ఏడాది. ఫిబ్రవరి 12 వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు పూజారులు ఈ జాతరను నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మేడారం చిన్న జాతరలో అమ్మవార్లకు గద్దెల వద్దే పూజారులు ప్రత్యేక పూజలు చేస్తారు. కాగా ప్రతి రెండేళ్లకోసారి మేడారం మహాజాతర జరుగుతుంది. మహా జాతర జరిగిన మరుసటి సంవత్సరం చిన్న జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

---------------------------

ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం జిల్లా సింగనమల లో నిన్న జరిగిన రహదారి ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. ఈ ప్రమాద ఘటనపై మరింత సమాచారాన్ని మా ఆకాశవాణి అనంతపురం జిల్లా ప్రతినిధి ఏం మనోహర్ అందిస్తారు.

వాయిస్ 30సెకన్లు

ఇదిలా ఉండగా ఈ ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

---------------------------

విద్యార్థులకు విద్యతోపాటు నైపుణ్యాలను నేర్పించాల్సిన అవసరం ఉందని త్రిపుర గవర్నర్ బి ఇంద్రసేనారెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని భారతీయ విద్యా భవన్ లో నిన్న నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్రిపుర గవర్నర్ మాట్లాడుతూ, భారతీయ విద్యా భవన్ విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందిస్తోందన్నారు. చదువుతోపాటు సాంస్కృతిక, క్రీడా అంశాలకు పాఠశాలలు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.

---------------------------

విమానయాన సంస్థలకు ఇటీవల కాలంలో బాంబు బెదిరింపులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ఐటీశాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇలాంటి బెదిరింపుల వల్ల ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, అసత్య వార్తలు వ్యాప్తి చెందకుండా తగిన చర్యలు తీసుకోవాలని సామాజిక మాధ్యమ వేదికలను ఆదేశించింది. నిబంధనలను అతిక్రమించినట్లయితే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. వివిధ ఎయిర్‌లైన్స్‌లకు ఇటీవల వచ్చిన బాంబు బెదిరింపుల ఫోన్ కాల్స్, వాటి వల్ల అంతరాయం ఏర్పడిన విమాన సర్వీసులు, ఇతర కార్యకలాపాలను కేంద్రం ప్రభుత్వం ఈ సందర్భంగా ప్రస్తావించింది.

=====================